విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● డీఈఓ భిక్షపతి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

నల్లగొండ రూరల్, నవంబర్ 2: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డీఈఓ భిక్షపతి ఆదేశించారు. శనివారం నల్లగొండ మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీ హెచ్‌ఎస్‌ను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి మారయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

● పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 2: సీపీఐ ఏర్పాటై వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నిర్వహించే శతవార్షికోత్సవాల్లో కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మగ్దూమ్ భవన్‌లో జరిగిన సీపీఐ జిల్లా సమితి కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్రోద్యమంతో పాటు దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సీపీఐ తమ పాత్ర పోషించిందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 7 నుంచి సీపీఐ సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు ఉజ్జిని యాదగిరిరావు, పల్లా నర్సింహారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, ఆర్. అంజయ్యాచారి, బి. వెంకట్‌రమణ, బొల్లూరి నర్సింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

కెనరా బ్యాంక్‌శాఖను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, నవంబర్ 2 : కెనరా బ్యాంక్ సేవలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నకిరేకల్‌లోని హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ శాఖను శనివారం మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. బ్యాంక్ రీజినల్ మేనేజర్ శాంతికుమార్ మాట్లాడుతూ 1906లో స్థాపించబడిన కెనరా బ్యాంక్ ప్రస్తుతం 9,658 శాఖలతో 23.58 లక్షల కోట్ల వ్యాపారంతో దేశంలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ పార్థ భట్టాచార్య, అసిస్టెంట్ మేనేజర్ నగేశ్‌నాయక్, కౌన్సిలర్ పన్నాల పావనీశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

● మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

సభలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి, నవంబర్ 2: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేదలపై ధరల భారం మోపుతుందన్నారు. మతతత్వ విధానాన్ని అనుసరిస్తూ ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్నారని అన్నారు. అందరికి విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ కావాలని సీపీఎం పోరాడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదూరి శశిధర్‌రెడ్డి, అయూబ్, పరుశురాములు, గోవర్దన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

హాలియా, నవంబర్ 2 : హాలియాలోని విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ ఆవరణలో ఆదివారం హాలియా, పెద్దవూర, నిడమనూరు, తిరుమలగిరిసాగర్, నాగార్జునసాగర్ మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ తిరుపతయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిర్యాలగూడటౌన్ : విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాస సుధీర్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ, దామరచర్ల, వేములపల్లి, త్రిపురారం,మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కొండమల్లేపల్లి : దేవరకొండలోని ఈఆర్‌ఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని హట్యాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం బంజారా మహిళ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ ఆనంద్, హరిప్రియ నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినది
సింగారపు అనుష, అలియాస్ ఎలిగేర్ల అనుష W/o.ఎలిగేర్ల రాంబాబు, గ్రామం బొప్పారం, మండలం కేతేపల్లి, నల్లగొండ జిల్లా నా యొక్క లింక్ డాక్యుమెంట్ నెం.7967/2021 నల్లగొండ చందు మీ సేవ పరిసరాలలో పోయినది. దొరికినవారు సంప్రదించండి. సెల్:95424 21434.

NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజ్, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన టీజీవోస్ నేతలు

నీలగిరి, నవంబర్ 2 : ఈ నెల 6 నుంచి నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వేకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులు, ఉద్యోగులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లుగా తీసుకున్నామని, అందు కోసం ఎస్‌జీటీ ఉపాధ్యాయుల వివరాలు అందించాలని సూచించారు. టీచర్లు లేనిపక్షంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా ఆర్‌పీలు, సీఆర్‌పీలు, వివిధ కార్యాలయాల్లో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లను తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు అంటించాలని సూచించారు. సమావేశంలో సీపీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ భిక్షపతి, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీజీఓస్ నేతలు

జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠిని శనివారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జేసీ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌తో కలిసి కలెక్టర్‌కు బొకే అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీజీఓస్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, కార్యదర్శి బాలరాజ్‌రెడ్డి, నాయకులు అమరేందర్, సందీప్‌రెడ్డి, మహ్మద్ అథర్ పర్వేజ్, జాకీర్ అలీ ఉన్నారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

త్రిపురారం : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు మ్యాప్‌లను తయారు చేసిన విధంగా సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లో లేనివారి వివరాలు కూడా సేకరించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీఓ సుధీర్‌కుమార్, ఎంఈఓ రవికుమార్, ఏఎస్‌ఓ దీప, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నకిరేకల్, నవంబర్ 2 : పొలారీస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగులు ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్, శాలిగౌరారం మండలాల్లోని పలు పాఠశాలలల్లో 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులు 70 మందిని ఎంపిక చేసి శనివారం ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.70 వేలు నగదును అందించారు. నకిరేకల్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు సైదులు, నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. రాములు, ట్రస్ట్ ప్రతినిధి రంజిత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్న సమారాధన

మాలధారులకు అన్న సమారాధన చేస్తున్న నిర్వాహకులు

హాలియా, నవంబర్ 2 : అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు నిర్వహించే నిత్య అన్నసమారాధన కార్యక్రమాన్ని శనివారం హాలియాలోని కోదండరామాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప, ఆంజనేయ, శివస్వాములకు అన్నదానం చేశారు. 41 రోజుల పాటు ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని నిర్వహణ కమిటీ సభ్యులు మోహన్‌రావు, రాయప్రోలు మురళీగురుస్వామి తెలిపారు. అనంతరం అన్నసమారాధాన కార్యక్రమానికి సహకరించిన భక్తులను సన్మానించారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని సాయిబాబా ఆశ్రమంలో నెల రోజుల పాటు జరిగే మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారంమాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమం వచ్చే నెల 2 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనుముల సుధాకర్‌రెడ్డి, ఎల్లయ్య స్వామి, రాంబాబు, పాండు, శివ, అయ్యప్ప పాల్గొన్నారు.

మూడేండ్ల చిన్నారితో తల్లి అదృశ్యం

కూతురితో మంజుల(ఫైల్)

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 2: మూడేండ్ల చిన్నారితో కలిసి తల్లి ఇంట్లోంచి వెళ్లిపోయిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మారుపాక ఉషయ్య వివాహం నిడమనూరు మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన మంజులతో ఎనిమిదేండ్ల క్రితం జరిగింది. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. దాంతో మనస్తాపానికి గురైన మంజుల శుక్రవారం తన మూడేండ్ల కూతురును తీసుకొని ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఉషయ్య విషయాన్ని ఆమె తండ్రి నాగయ్యకు ఫోన్‌లో చెప్పడంతో ఆయన బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో నాగయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేషన్ డీలర్ల కోసం దరఖాస్తులు

త్రిపురారం, నవంబర్ 2: మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ డీలర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తాసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని సత్యానారాయణపురం(బీసీ), గంటారావు క్యాంపు(ఓసీ), బడాయిగడ్డ(ఎస్టీ), వస్రాంతండా(ఎస్టీ), త్రిపురారం-2(బీసీ), కంపసాగర్(ఓసీ) గ్రామాల్లో రేషన్ డీలర్లు అవసరమై ఉన్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయసు వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 4 నుంచి 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారికి రాత పరీక్ష (80మార్కులు), ఇంటర్వ్యూ (20మార్కులు) నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో ఉత్తీర్ణతకు కనీసం 32 మార్కులు సాధించాలని, ఎక్కువ మార్కులు పొందిన వారిని 1:5 నిష్పత్తిలో ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే వారు అదే గ్రామ పంచాయతీలో ఉండాలన్నారు. దరఖాస్తు దారులు మిర్యాలగూడ ఆర్డీఓ పేరు మీద రూ.250 డీడీ తీయాలని సూచించారు.

అండర్ 19 కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక

హాలియా, నవంబర్ 2 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -19 కబడ్డీ బాల, బాలికల ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు శనివారం హాలియాలో నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి క్రీడాకారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు క్రీడా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇందిర తెలిపారు. సీఐ అర్కపల్లి ఆంజనేయులు, ఉమ్మడి జిల్లాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మట్టిపల్లి లలితకు సీఎం సహాయనిధి నుంచి రూ.60వేలు మంజూరు కాగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనువాస్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, కుంభం యాదగిరిరెడ్డి, బొందు రవి పాల్గొన్నారు.

విత్తనాభివృద్ధి సంస్థను తరలించ వద్దని ధర్నా

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు, నాయకులు

నిడమనూరు, నవంబర్ 2 : మండల కేంద్రంలోని విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ కార్యాలయం, విత్తనశుద్ధి యూనిట్‌ను నందిపాడుకు తరలించవద్దని డిమాండ్ చేస్తూ రైతులు, యువకులు శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా నిడమనూరులో నిర్వహించిన సంసన్థ తరలించడం వల్ల నియోజకవర్గ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. విత్తన సేవలకు రైతులు దూరమయ్యే ప్రమాదముందని, ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నాయకులు విత్తనశుద్ధి యూనిట్, ఆర్‌ఎం కార్యాలయాలను కొనసాగించేలా చూడాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తాసీల్దార్ జంగాల కృష్ణయ్యకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యువజన నాయకులు ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, బొల్లం రవి, సీఐటీయూ మండలాధ్యక్షుడు కొమాండ్ల గుర్వయ్య, నాయకులు నల్లబోతు వెంకటేశ్వర్లు, చామల యాదగిరిరెడ్డి, కావేటి రాము, కట్టా నర్సింహారావు, కోమటి వెంకన్న, కొండోజు కృష్ణాచారి, కోలా శ్యాం, సురేశ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు అక్కెనపల్లి విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి, నవంబర్ 2 : మండలంలోని అక్కెనపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం నడింపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా అండర్- 17 బాలుర హాకీ జట్టు ఎంపిక పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వారు ఈ నెల 5న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, పీఈటీ కరీం అభినందించారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పి.గాయత్రి, వి.శ్రావణి రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కందాల రమ, పీఈటీ చింతకాయల పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్, వేదికపై ఎమ్మెల్యేలు, నాయకులు

సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములవ్వాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు

నల్లగొండ రూరల్, నవంబర్ 2: బీసీ కుల గణన, సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యేలు బాలూనాయక్, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని పేర్కొన్నారు. 2028లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పని చేయాలని, తెలంగాణలో బీసీ కులగణనను విజయవంతగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బొల్లం వెంకట్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేశ్, పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, సిరాజ్ ఖాన్, మహబూబ్ అలీ, ఆరిఫ్, కత్తుల కోటి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండలో వన్ టౌన్ పోలీసుల నాకాబంది

నీలగిరి,నవంబర్ 2 : నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు శనివారం నాకాబందీ నిర్వహించారు. వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐలు శంకర్, సందీప్‌రెడ్డి, సురేశ్, సైదులుతో పాటు సిబ్బంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులను, సరైన పత్రాలు లేని, నంబర్‌ప్లేట్ లేని, ఎక్కువగా శబ్దం చేస్తున్న వాహనాలను పట్టుకున్నారు. మొత్తం 41 వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ రాజవేఖర్‌రెడ్డి తెలిపారు. వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

4న ఉచిత కంటి వైద్య శిబిరం

నకిరేకల్, నవంబర్ 2 : ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఈ నెల 4న పట్టణంలోని మూసీరోడ్డులో గల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం నకిరేకల్ అధ్యక్షుడు వి. రామలింగం, కార్యదర్శి కందుల సోమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాక్స్ విజన్, మహాలక్ష్మి సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరంలో కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేస్తారని పేర్కొన్నారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత

నకిరేకల్, నవంబర్ 2 : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని 7వ వార్డులో ఆమె పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాబాసాహెబ్‌గూడెంలోని కమ్యూనిటీ హాల్‌ను శుభ్రంగా ఉంచుకోవాని సూచించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

చిన్నపురిలో సమాధుల పండుగ

కట్టంగూర్, నవంబర్ 2 : మండలంలోని చిన్నపురి గ్రామంలో నిష్కలంకమాత చర్చి పరిధిలో శనివారం సమాధుల పండుగ నిర్వహించారు. చర్చి అవరణలోని శ్మశాన వాటికలో సమాధుల వద్ద క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సమాధులను అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫాదర్ గ్రేగోరి, కొంక ప్రవీణ్, శాంసన్, అల్లెండర్, మారయ్య, ప్రణయ్, విలియం, విజయబాబు, ఆంథోని, ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ

చిట్యాల, నవంబర్ 2 : మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు జరుగనున్న శిక్షణను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శాంతకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి సరఫరా లీకేజీలు, ఇతర మరమ్మతు పనులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలకు చెందిన సహకులకు మొదటి రోజు ప్లంబింగ్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, ఏఈలు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో అధిక లాభాలు :ఎంపీడీఓ

త్రిపురారం, నవంబర్ 2: పెరటికోళ్ల పెంపకంతో అధిక లాభాలు గడించవచ్చని ఎంపీడీఓ విజయకుమారి అన్నారు. శనివారం మండలంలోని 16 సంఘ బంధాలకు 800 కోడి పిల్లలు పంపిణీ చేశారు. మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ గాజుల ప్రమీల, ఏపీఎం అశోక్‌కుమార్, ఎంఈఓ రవినాయక్, కోడిరెక్క రాజేంద్రకుమార్, దేవ్‌సింగ్, హేమా, సంఘబంధం మహిళ అధ్యక్షురాలు మంగమ్మ పాల్గొన్నారు.

సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

మర్రిగూడ, నవంబర్ 2 : సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది కావస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం దారుణమని, వాటిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని, తమ బిల్లులు చెల్లించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద మాజీ సర్పంచులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపాలని కోరారు.

ఆరోగ్యమిత్రలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

మర్రిగూడ, నవంబర్ 2 : రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్యమిత్రలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆరోగ్యశ్రీ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. హామీలను తప్పకుండా అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇస్తేనే తాము సమ్మె విరమించి విధులకు హాజరైనట్లు చెప్పారు. హామీల అమలులో జాప్యం చేస్తే మరోసారి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

గిరిజన మహిళపై లైంగిక దాడికి యత్నించిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి బహిష్కరణ

వేములపల్లి, నవంబర్ 2 : ఇటీవల గిరిజన మహిళపై లైంగిక దాడికి యత్నించిన మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంట కృష్ణయ్యయాదవ్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలెవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే సహించబోమని, ఎంతటి వారైనా తప్పు చేస్తే శాశ్వతంగా పార్టీ నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు.

ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

దేవరకొండరూరల్, నవంబర్2 : ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకుడు షేక్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలుపుతూ ప్రభుత్వ పాలనపై తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడలు వంచేందుకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పార్టీ శ్రేణులంతా ఆయనతో నడిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్య

నీలగిరి, నవంబర్ 2 : యాదగిరిగుట్టలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కలకూరి రవిశంకర్(42) శనివారం ఆత్మహత్యకు పాల్పడినట్లు నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ రావుల నాగరాజు తెలిపారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టుకు చెందిన కలకూరి రవిశంకర్ నల్లగొండలోని పూజిత అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నాడు. దీపావళి పండుగకు ఇంటికి వచ్చిన ఆయన కార్తీకమాసం ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి చెర్వుగట్టుకు వెళ్లాడు. అక్కడ కార్యక్రమాలు పూర్తి చేసుకొని కుటుంబ సభ్యులు అక్కడే ఉండగా తానొక్కడే ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. మృతుడి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : సీపీఎం

నార్కట్‌పల్లి, నవంబర్ 2 : వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 10 రోజులు గడుస్తున్నా నేటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారి వెంట నాయకులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, దండు నాగరాజు, శంకర్, సైదులు, శంకరయ్య, శ్రీను, రైతులు ఉన్నారు.

చివరి ఆయకట్టుకు నీరివ్వాలి

మాడ్గులపల్లి, నవంబర్ 2: మండలంలోని డీ-40 కాల్వ పరిధిలో ఉన్న చివరి భూములకు నీరివ్వాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శకంర్‌నాయక్‌తో కలిసి కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి శనివారం కలెక్టర్, సీఈని శనివారం కలిసి విన్నవించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సాయంపై మంత్రి హామీ

చిట్యాల, నవంబర్ 2 : మండలంలోని వెల్మినేడు గ్రామానికి చెందిన అంతటి శశిప్రకాశ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించినప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు ఆటంకం ఏర్పడుతున్నది. దాంతో విషయాన్ని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తెలిపారు. దాంతో స్పందించిన మంత్రి శనివారం విద్యార్థిని హైదరాబాద్‌లోని తన నివాసానికి పిలిపించుకొని మాట్లాడారు. ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు సహకరిస్తానని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అతడికి అవసరమైన పాఠ్యపుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెల్మినేడు పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, నాయకులు అంతటి సత్తయ్య, ఇబ్రహీం, నాతి స్వామి, గుడిపాటి శివసాయి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కట్టంగూర్, నవంబర్ 2 : మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సయ్య శనివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్ రూ.5వేలు అందించారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్‌ఎస్ నాయకులు కళ్లెం నాగేశ్, యర్కల మల్లేశ్, అంతటి సతీశ్, పెద్ది మహేశ్, సైదిరెడ్డి ఉన్నారు.

బీసీ గర్జన సభను విజయవంతం చేయండి

మిర్యాలగూడ, నవంబర్ 2: మిర్యాలగూడలోని ఎన్‌ఎస్పీ క్యాంప్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించే బీసీ గర్జన సభకు బీసీలందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని బీసీ జేఏసీ నాయకులు తమ్మడబోయిన అర్జున్, కోల సైదులు, దాసరాజు జయరాజు, తిరుమలగిరి అశోక్, మారం శ్రీనివాస్, బంటు సైదులు కోరారు. శనివారం సభ నిర్వహించే క్యాంప్ గ్రౌండ్‌ను వారు పరిశీలించి స్టేజీ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పుప్పాల సత్యం, సత్యనారాయణ, కస్తూరి ప్రభాకర్, నల్లగంతుల నాగభూషణం పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది కోసం హెల్త్ క్యాంపు

చందంపేట(దేవరకొండ), నవంబర్ 2 : దేవరకొండ ఆర్టీసీ డిపోలో సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. సిబ్బంది, కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రమేశ్‌బాబు, సీఐ సైదులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వహీద, హన్మానాయక్ పాల్గొన్నారు.